ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం గురువారం 23-5-2024 సంపుటి :1 సంచిక :263 పేజీలు : 4 వెల : 5-00

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక



## మరోమారు అధికారం ఎన్‌డిఎదే

భారత్ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుదల
బీజేపీ 305 సీట్లు గెలుచుకుంటుంది
అమెరికన్ పొలిటికల్ సైంటిస్ట్ అంచనా

2లో

## గాడి తప్పుతున్న నేతల ప్రచారం

ప్రధాన పార్టీల తీరుపై ఇసి ఆగ్రహం
కాంగ్రెస్, బిజెపి అధ్యక్షులకు నోటీసులు

న్యూఢిల్లీ,మే22 ఆంధ్రప్రగతి సార్వత్రిక ఎన్నికల ప్రచారాల్లో నిమగ్నమైన ప్రధాన రాజకీయ పార్టీలు.. విమర్శనాస్త్రాలతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలో అగ్ర నేతలు, ముఖ్య ప్రచారకర్తలు చేసే ప్రసంగాలు గాడి తప్పుతున్నాయంటూ ఎన్నికల సంఘం కన్నెర్ర చేసింది. ప్రచారాల్లో కుల, మత ప్రస్తావనలను తీసుకురావడంపైనా విరుచుకుపడింది. నేతల ప్రచారశైలిలో మార్పు రావడం లేదని, ఇకనైనా సరిదిద్దుకోవాలని పేర్కొంటూ భాజపా, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులకు నోటీసులు జారీ చేసింది.




# ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రం

**ఏడేళ్ల జైలు కాయం అన్న సిఇవో ముఖేశ్ కుమార్ మీనా**

- ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించాం
- కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించాం
- 10 సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు పెట్టాం
- పిన్నెల్లి అరెస్టుకు పోలీసుల గాలింపు

మిగతా 2లో





**అమరావతి,మే22 ఆంధ్రప్రగతి**

):పోలింగ్ రోజున ఏపీలో మొత్తం 9 చోట్ల ఈవీఎంలు ధ్వంసమయ్యాయని.. మాచర్లలో 7 ఘటనలు చోటుచేసుకున్నట్లు సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఈవీఎంలను ధ్వంసం చేశారు. ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించాం. ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రంగా ఉంది. దీంతో కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించామని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి సిట్‌కు పోలీసులు అన్ని వివరాలను అందించారు. 20న రెంటచింతల ఎస్‌ఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. మొదటి నిందితుడిగా పిన్నెల్లిని పేర్కొన్నారు. 10 సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు పెట్టారు. ఏడేళ్ల వరకూ శిక్షలు పడే అవకాశం ఉంది. ఆయనను అరెస్టు చేయడానికి పోలీసు బృందాలు

ఆరోగ్యశ్రీ కింద

# రూ. 203 కోట్లు విడుదల

- నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఇక చెల్లింపులు
- ఆరోగ్యశ్రీ ట్రస్ట్ వెల్లడి

డా॥ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్

**అమరావతి,మే22 ఆంధ్రప్రగతి**

నెట్‌వర్క్ ఆసుపత్రులకు నిధులు విడుదల చేసినట్టు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ వెల్లడించింది. ప్రస్తుతం రూ.203 కోట్లు విడుదల చేశామని, పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని తెలిపింది. ఆరోగ్యశ్రీ సేవలకు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించామని ట్రస్ట్ వెల్లడించింది. పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య మంగళవారం జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో బుధవారం నుంచి తమ అసోసియేషన్‌లో సభ్యత్వం కలిగిన

- మిగతా 2లో పేజిలో



2 లో

మమత సర్కార్‌కు

## భారీ షాక్

2010 తరవాత జారీ చేసిన ఓబిసి సర్టిఫికెట్ల రద్దు
కోల్‌కతా హైకోర్టు సంచలన తీర్పు
తీర్పును అంగీకరించమన్న మమతా బెనర్జీ



2 లో

ధాన్యం కొనుగోళ్లలో

## ఎందుకీ తిరకాసు

- తక్షణ కొనుగోళ్లతో రైతులకు ఊరట కల్పించాలి
- ఇస్తామన్న బోనస్ ఇచ్చి చిత్తశుద్ధి చాటుకోవాలి
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

# ఎపిలో ఎన్నికల అక్రమాలతో ఆందోళన

ఒత్తిడిలో ప్రభుత్వ ఉద్యోగులు
కౌంటింగ్ డ్యూటీ చేసేందుకు విముఖత
సెలవుల కోసం రిటర్నింగ్ అధికారులకు మొర ?




**అమరావతి,మే22 ఆంధ్రప్రగతి**

:ఎపిలో ఎన్నికల అక్రమాలతో ఆందోళనలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారు. కౌంటింగ్ డ్యూటీ చేసేందుకు విముఖత చూపుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సెలవుల కోసం రిటర్నింగ్ అధికారులకు మొర పెట్టుకున్నట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడిన వైకాపా, పల్నాడు, నరసరావుపేట, అనంతపురం లోని తాడిపత్రి, తిరుపతిలో పెద్దఎత్తున వైసీపీ మూకలు హింసకు పాల్పడ్డారు. అలాగే వైసీపీ అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారులను కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

- మిగతా 2లో పేజిలో

సినిమాను తలపిస్తున్న

# పిన్నెల్లి ఛేజింగ్

అరెస్టును తప్పించుకునేందుకు పారిపోయే యత్నం
సంగారెడ్డి వద్ద కారును, సెల్‌ఫోన్లను వదిలి పరారు
బీదర్ వైపు వెళ్లినట్లు గుర్తించిన పోలీసులు



2లో

# మమత సర్కార్‌కు భారీ షాక్

కోల్‌కతా,మే22 లోక్‌సభ ఎన్నికల వేళ పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో 26వేల మంది టీచర్ల ఉద్యోగాలు రద్దు చేసిన కలకత్తా హైకోర్టు బుధవారం మరో సంచలన తీర్పు వెలువరించింది. ఓబీసీలో పలు క్లాసులను కొట్టివేసింది.

2010 తర్వాత నుంచి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అన్ని ఓబీసీ ధ్రువపత్రాలను రద్దు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. 2012 నాటి పశ్చిమ బెంగాల్ వెనకబడిన వర్గాల చట్టంలోని కొన్ని నిబంధనలు చట్టవిరుద్ధంగా ఉన్నాయంటూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం.. 2010-12 మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఓబీసీ వర్గీకరణలుగా పేర్కొన్న 42 క్లాసులను కొట్టివేస్తున్నట్లు వెల్లడించింది. ఆ వర్గీకరణలు చట్టవిరుద్ధంగా ఉన్నాయని స్పష్టంచేసింది. అందువల్ల 2010 తర్వాత ఈ క్లాసుల కింద జారీ చేసిన ఓబీసీ సర్టిఫికెట్లన్నిం టిని రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. 1993 నాటి వెనకబడిన వర్గాల చట్టానికి అనుగుణంగా కొత్త ఓబీసీ జాబితాను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అయితే, ఈ క్లాసులతో జారీ అయిన ఓబీసీ ధ్రువపత్రాలతో ఇప్పటికే ప్రయోజనాలు పొందుతున్నవారు, ఆ రిజర్వేషన్ల కింద ఉద్యోగాలు చేస్తున్నవారిపై ఈ తీర్పు ఎలాంటి ప్రభావం చూపదని న్యాయస్థానం వెల్లడించింది. 1993లో చేసిన చట్టానికి విరుద్ధంగా పత్రాలు జారీ చేశారని న్యాయమూర్తులు తపబ్రత చక్రవర్తి, రాజశేఖర్ మంతాతో కూడిన హైకోర్టు ధర్మాసనం తమ తీర్పులో స్పష్టం చేసింది. అయితే, తమ ఉత్తర్వుల ప్రభావం ఇప్పటికే ఉద్యోగాలు, పథకాల లబ్ధి పొందిన వారిపై ఎటువంటి ప్రభావం చూపవని తెలిపింది. 2010కి ముందు 66 తరగతులుగా క్లాసిఫై చేసిన ఓబీసీల జోలికి తాము వెళ్లడం లేదని, పిటిషన్‌లో వాటిని సవాలు చేయలేదని ధర్మాసనం పేర్కొంది.

హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసంతృప్తి వ్యక్తంచేశారు. దీన్ని తాము అంగీకరించబోమని తెలిపారు. ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించి బిల్లు తీసుకొచ్చాం.

రాజ్యాంగానికి లోబడి తీసుకొచ్చిన ఈ బిల్లును శాసనసభ ఆమోదించింది. ఇప్పుడు భాజపా కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి దీన్ని నిలిపివేయాలని కుట్ర పన్నింది. ఈ తీర్పును మేం అంగీకరించబోం. ఓబీసీ రిజర్వేషన్లు కొనసాగుతాయని దీదీ స్పష్టంచేశారు.

# సినిమాను తలపిస్తున్న పిన్నెల్లి ఛేజింగ్

పల్నాడు,మే22:మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎపిసోడ్‌లో సినిమాను మించిన ట్విస్ట్‌లు నడుస్తున్నాయి. పిన్నెల్లి కోసం చేజింగ్ నడుస్తోంది. ఈవీఎం ధ్వంసంకేసులో నిందితుడైన పిన్నెల్లిని అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు ప్రయతిస్తుండగా.. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి పారిపోయే ప్రయత్నం చేస్తున్నారు.

తాజా సమాచారం ప్రకారం.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలంగాణ సరిహద్దులు దాటి బీదర్ వైపు వెళ్లినట్లు పోలీస్ బృందాలకు సమాచారం అందింది. అంతకు ముందు సంగారెడ్డి పట్టణానికి సమీపంలోని కంది వద్ద తన కారు, డ్రైవర్, మొబైల్‌ను వదిలేసి పిన్నెల్లి వేరే వాహనంలో వెళ్లిపోయినట్లు ఏపీ పోలీస్ బృందాలు గుర్తించాయి. అక్కడి నుంచి మహారాష్ట్రలోని బీదర్ వైపు వెళు_న్నారని ట్రాక్ చేశారు పోలీసులు. ఈ క్రమంలో అలర్ట్ అయిన ఏపీ పోలీస్ ఉన్నతాధికారులు.. బీదర్ వైపునకు ఏపీ, తెలంగాణ టీమ్స్ వెళ్లాలని కోరారు.

దీంతో అటు ఏపీ, ఇటు తెలంగాణ పోలీసులు బృందాలుగా ఏర్పడి.. పిన్నెల్లిని పట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పాల్వాయి గేట్ గ్రామంలో పోలింగ్ బూత్‌లో ఈవీఎం ద్వంసం చేయడాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎన్నికల సంఘం..

ఆయన్ను అరెస్ట్ చేయాలని ఆదేశించింది. దీంతో అప్పటి నుంచి పరారీలో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైదరాబాద్ నుంచి తన కారులో పరార్ అయ్యారు. తొలుత సంగారెడ్డి సమీపంలో తన కారు దిగి మొబైల్ ఫోన్‌ను కూడా అక్కడే వదిలేసి రామకృష్ణారెడ్డి వెళ్లిపోయాడు. మొత్తంగా ఈ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో మరింత రసవత్తరంగా మారింది. పిన్నెల్లో పట్టుకునేందుకు పోలీసులు.. ఆ పోలీసుల నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి.. సినిమాను మించిన ఛేజింగ్ నడుస్తోంది.

ఒకవేళ పిన్నెల్లి దొరికితే.. ఆయనపై తీవ్రమైన కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఈవీఎం ధ్వంసం చేసిన సంఘటనపై రెండు సంవత్సరాలు శిక్ష పడే అవకాశం ఉంది. ఈ భయంతో పిన్నెల్లి పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాదు..

పిన్నెల్లిపై అదనపు సెక్షన్లు కూడా పెట్టేందుకు కోర్టులో మెమో వేయాలని పోలీసులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. పిన్నెల్లిపై హత్యాయత్నం కేసు కూడా నమోదు చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

## ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రం

(మొదటి పేజి (తరువాయి)

వెళ్లాయి. మిగతా చోట్ల కూడా కేసులు పెట్టి దర్యాప్తు చేస్తున్నాం. ఎవర్నీ వదిలే ప్రసక్తి లేదు. ఈ ఘటన నమోదు అయిన సమయంలో ఈసీ ఆదేశాలతో బదిలీలు జరిగాయి. ఈవీఎం ధ్వంసం ఘటనలో మేమేమీ దాచిపెట్టలేదు. ఘటన జరిగిన మరుసటి రోజే ఆధారాలను పోలీసులకు అప్పగించాం అని సీఈవో స్పష్టం చేశారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనను సిగ్గుమాలిన చర్యగా ఈసీ పేర్కొంది. ఇలాంటి ఘటనలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణలో వైఫల్యంగా ఈసీ దీనిని గుర్తించిందని సీఈవో తెలిపారు. మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని పీఎస్ నంబర్ 202తో పాటు 7 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను ధ్వంసం చేయడంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. రాష్ట్ర ఎన్నికల అధికారికి నోటీసులు పంపింది. ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనపై వెంటనే వివరణ ఇవ్వాలని.. అలాగే ఈ ఘటనపై ఎమ్మెల్యే పిన్నెల్లి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశిం చింది. అలాగే ఈ ఘటనపై సాయంత్రం ఐదు గంటల లోపు నివేదిక ఇవ్వాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని ఈసీ చాలా తీవ్రంగా పరిగణిస్తూ, ఈ ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సూచించాలని సీఈవో ముఖేష్ కుమార్ మీనాను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించే విషయంలో భవిష్యత్తులో ఎవరూ ఇటువంటి దుశ్చర్యలకు సాహసం చేయకుండా కఠినంగా వ్యవహరించాలని ఈసీ ఆదేశించింది.

# కోల్‌కతా హైకోర్టు సంచలన తీర్పు, ఓబీసీ సర్టిఫికెట్లు రద్దు



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని మమతా బెనర్జీ (%మీుఎమ్ఘు డీుఅవతీయవవ%) కోల్‌కతా హైకోర్టు షాక్ ఇచ్చింది. 2010 తర్వాత జారీ చేసిన అన్ని ఓబీసీ (సర్టిఫికెట్లను రద్దు చేస్తూ బుధవారంనాడు సంచలన తీర్పు ప్రకటించింది. 1993లో చేసిన చట్టానికి విరుద్ధంగా పత్రాలు జారీ చేశారని న్యాయమూర్తులు తపబ్రత చక్రవర్తి, రాజశేఖర్ మంతాతో కూడిన హైకోర్టు ధర్మాసనం తమ తీర్పులో స్పష్టం చేసింది. అయితే, తమ ఉత్తర్వుల ప్రభావం ఇప్పటికే ఉద్యోగాలు, పథకాల లబ్ధి పొందిన వారిపై ఎటువంటి ప్రభావం చూపవని తెలిపింది. 2010కి ముందు 66 తరగతులుగా క్లాసిఫై చేసిన ఓబీసీల జోలికి తాము వెళ్లడం లేదని, పిటిషన్‌లో వాటిని సవాలు చేయలేదని ధర్మాసనం పేర్కొంది.: గాడితప్పుతున్న ప్రసంగాలపై ఈసీ ఆగ్రహం.. బీజేపీ, కాంగ్రెస్ అధ్యక్షులకు నోటీసులుహైకోర్టు నిర్ణయాన్ని ఆమోదించం: మమతకాగా, 2010 తర్వాత అన్ని ఓబీసీ సర్టిఫికెట్లను రద్దు చేస్తూ కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఈ తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. ఓబీసీ రిజర్వేషన్లు కొనసాగుతాయన్నారు. "హైకోర్టు ఆదేశం అందింది. కానీ మేము దీనిని అంగీకరించం.

బీజేపీ వల్ల 26,000 మంది తమ ఉద్యోగాలు కోల్పోతారు. బీజేపీ ఆర్డర్‌ను మేము అంగీకరించే ప్రసక్తి లేదు. ఓబీసీ రిజర్వేషన్లు కొనసాగుతాయి" అని మమతా బెనర్జీ అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఎందుకీ తిరకాసు

నిజామాబాద్,మే22 హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమయ్యిందని బీజేపీ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపుల్లో ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోవడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై రైతుల ఆందోలనలను పట్టించుకోవాలని అన్నారు. దేవుళ్లపై ఒట్ల పేరుతో ప్రజలకు కాంగ్రెస్ పంగనామం పెట్టిందని విమర్శించారు. క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. వరి పంటకు బోనస్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తానని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడేమో ఆగస్టు 15లోగా చేస్తామని అంటున్నారని విమరశించారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని.. చాలా తక్కువ మంది మాత్రమే సన్న వడ్లు పండిస్తారని ఎంపి తెలిపారు. దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్దంగా ఉన్నా.. సేకరణలో ఎందుకు మడతపేచీలు పడుతున్నారని అన్నారు. దొడ్డు వడ్లను కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. వర్షాలకు ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే మొత్తం ధాన్యం కొనేందుకు ఎన్ని నెలల సమయం పడుతుందని మండిపడ్డారు. వర్షాలు పడి ధాన్యం తడిచిపోతుంటే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. మంత్రులు గ్రామాల్లో తిరిగితే వాస్తవ పరిస్థితులు అర్థం అవుతాయని అన్నారు.

## మరోమారు అధికారం ఎన్‌డిఎదే

న్యూఢిల్లీ,మే22 లోక్‌సభ ఎన్నికలు తుది దశకు వచ్చాయి. మరో రెండు విడతల్లో దేశంలోని 543 ఎంపీ స్థానాలకు ఎన్నికలు ముగియ నున్నాయి.

అయితే, ఈ సారి ఎన్నికల్లో మొత్తం అంకెల చుట్టూ తిరుగు తోంది. బీజేపీ స్వయంగా 370 సీట్లు, ఎన్డీయే కూటమి మొత్తంగా 400 కన్నా ఎక్కువ స్థానాలు గెలుస్తుందని బీజేపీ నేతలు చెబుతు న్నారు. మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇం డియా కూటమి ఈసారి బీజేపీ కేవలం 200 కన్నా తక్కువ స్థానాలకే పరిమిత మవుతుంది, ఇండియా కూటమి 300 స్థానాలను కన్నా ఎక్కువ గెలుచుకుని అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కూడా బిజెపి 300కు పైగా సీట్లను గెల్చుకుంటుందని విశ్లేషణ చేశారు. ఈ క్రమంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 305 గెలుచుకుంటుందని అమెరికన్ పొలిటికల్ సైంటిస్ట్, గ్లోబల్ పొలిటికల్ రిస్క్ కన్‌స్టలెంట్ ఇయామ్ బ్రెమ్మర్ మంగళవారం జాతీయ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రపంచ రాజకీయ దృక్కోణం లో భారత సార్వత్రిక ఎన్నికలు స్థిరంగా కనిపించే ఏకైక విషయమని, మిగతావన్నీ అమెరికా ఎన్నికలతో సహా సమస్యాత్మకంగా కనిపిస్తున్నాయని అన్నారు.

ప్రస్తుతం భౌగోళిక రాజకీయాలు నిశ్చితిలో ఉన్నాయని అన్నారు. ప్రపంచీకరణ కంపెనీలు కోరుకున్న విధంగా జరగడం లేదని చెప్పారు. రాజకీయాలు ప్రపంచ మార్కెట్లోకి ప్రవేశించడం..యుద్దాలు, యూఎస్-చైనా సంబంధాలు, అమెరికా ఎన్నికలు అన్ని ఇందులో భాగమే అని అన్నారు. ఈ ఒత్తిళ్లు మరింత ప్రతీకూలంగా ఉన్నాయని, వాస్తవానికి రాజకీయంగా స్థిరంగా కనిపించే ఏకైక విషయం భారతదేశ ఎన్నికలే అని, మిగతావన్నీ సమస్యాత్మకంగా ఉన్నాయని చెప్పారు.

## ఆరోగ్యశ్రీ కింద రూ.203 కోట్లు విడుదల

(మొదటి పేజి (తరువాయి)

ఆసుపత్రుల్లో రోగులకు చికిత్స అందించడాన్నినిలిపివేయనున్నట్లు ఆశా స్పష్టం చేసింది. గత ఆగస్టు నుంచి బకాయిపడిన రూ.1,500 కోట్ల బిల్లులను వెంటనే చెల్లించకుంటే ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని ఆశా ప్రకటించిన నేపథ్యంలో అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ లక్ష్మీశా మంగళవారం రాత్రి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు. ప్రభుత్వం బిల్లుల చెల్లింపుల కోసం చర్యలు తీసుకుంటుందని సీఈఓ చెప్పారు. గతంలోనూ ఇలాగే చెప్పినప్పటికీ బిల్లుల చెల్లింపులు జరగలేదని ప్రతినిధులు పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపులకు నిర్దిష్టమైన చర్యలు కనిపించనందున బుధవారం నుంచి ఆరోగ్యశ్రీ, ఉద్యోగుల ఆరోగ్య బీమా కింద కొత్త కేసులను తీసుకునేది లేదని ఆశా యాక్టింగ్ ప్రెసిడెంట్ వై.రమేష్, ప్రధాన కార్యదర్శి సి.అవినాష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో దిగొచ్చిన ప్రభుత్వం తాత్కాలికంగా రూ.203 కోట్లు విడుదల చేసింది.

## ఏపిలో ఎన్నికల అక్రమాలతో ఆందోళన

(మొదటి పేజి (తరువాయి)

వీరి ఒత్తిళ్లు తట్టుకోలేక ఎన్నికల సంఘాన్ని రిటర్నింగ్ అధికారులుసెలవులు అడుగుతున్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో డ్యూటీలు చేయలేమని అంటున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సమస్యాత్మక జిల్లాల నుంచి ఈసీకి రిటర్నింగ్ అధికారులు సెలవులు కావాలని విజ్ఞప్తులు పంపుతున్నారు. పోలింగ్ సమయం నుంచే ఈసీకి ఆర్వోలు విజ్ఞప్తులు చేస్తున్నారు. వైసీపీకి చెందిన అభ్యర్థుల అసభ్యకరమైన మాటలు వినలేకపోతున్నామని ఈసీకి ఫిర్యాదు చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన అభ్యర్థుల ఒత్తిళ్లు ఈసీకి ఆర్వోలు నివేదిస్తున్నారు. కౌంటింగ్ రోజు వరకూ విధులు నిర్వహించే పరిస్థితి రాష్ట్రంలో లేదంటూ విజ్ఞప్తుల్లో ఈసీని రిటర్నింగ్ అధికారులు అభ్యర్థిస్తున్నారు. ఆర్వో బాధ్యతల నుంచి తప్పించాలంటూ ఈసీని రిటర్నింగ్ అధికారులు వేడుకుంటున్నారు. ప్రత్యేకించి రాయలసీమ నాలుగు ఉమ్మడి జిల్లాల నుంచి ఆర్వోలపై అధికార పార్టీకి చెందిన నేతలపై ఒత్తిళ్లు తీసుకువస్తున్నారు. అధికార పార్టీ నేతల నుంచి వస్తున్న బెదిరింపులతో భయాందోళనల్లో రిటర్నింగ్ అధికారులు ఉన్నారు. కేవలం ఐఏఎస్ అధికారులు మాత్రమే ఈ వత్తిళ్లను తట్టుకోగలరని ఎన్నికల సంఘాన్ని నివేదిస్తున్నారు.

## జవహర్ సీఎస్‌గా ఉంటే..
## ఎన్నికల కౌంటింగ్‌లో అక్రమాలు: జనసేన

తిరుపతి: కేంద్ర ఎన్నికల సంఘానికిజనసేన పార్టీ బుధవారం లేఖ రాసింది. తిరుపతిలో, రాష్ట్రంలో పోలింగ్ తర్వాత జరిగిన అల్లర్లు, అరాచకాలపై ఎన్నికల సంఘానికి తిరుపతి జనసేన ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్ ఫిర్యాదు చేశారు. ఈసీకి రాసిన లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుపతిలోని జనసేన కార్యాలయంలో కిరణ్ రాయల్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల తర్వాతే రాష్ట్రంలో రౌడీయిజం, దాడులు ఎక్కువయ్యాయని చెప్పారు. ఏపీలో అల్లర్లు, అరాచకాలను ఆపడంలో సీఎస్ జవహర్‌రెడ్డి విఫలమయ్యారని మండిపడ్డారు.

## ఈసీకి పిన్నెల్లిపై కీలక నివేదిక పంపిన ఏపీ డీజీపీ



అమరావతి: పల్నాడు జిల్లాలోనిమాచర్ల నియోజకవర్గంలో గల పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రం (202) లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం, వీవీ ప్యాట్ మిషన్లను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే.అయితే ఈవీఎం, వీవీప్యాట్‌లను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ధ్వంసం చేశారు. ఆ తర్వాత వారిని టీడీపీ ఏజెంట్ శేషగిరి రావు అడ్డుకున్నారు. ఆయనకు పిన్నెల్లి వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది

అయితే ఈ కేసులో కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై కీలక నివేదికను ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా బుధవారం పంపించారు. సీఈఓ ఎంకే మీనా ద్వారా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నివేదిక అందజేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిన్నెల్లిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు డీజీపీ పేర్కొన్నారు.

పిన్నెల్లిని అరెస్టు చేసేందుకు పాలన విభాగం అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు నియమించినట్లు చెప్పారు. లూక్ అవుట్ సర్క్యులర్ కూడా జారీ చేశామని డీజీపీ తెలిపారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కోసం తెలంగాణలో రైడ్స్ చేస్తున్నామని.. దొరక్కగానే అరెస్టు చేస్తామని డీజీపీ పేర్కొన్నారు. సిట్ ఐజీ వినీత్ బ్రిజీలాల్ ఇచ్చిన నివేదికను కూడా పంపుతున్నట్టు డీజీపీ వివరించారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం, వీవీప్యాట్ ధ్వంసం చేసిన కేసులో ఏ వన్‌గా చేర్చేమని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి తీవ్రతను నిర్ధారించే అత్యాధునిక యంత్రం ఏర్పాటు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 22: నంద్యాల ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ నందు ఏ ఆర్ టి సెంటర్ ఏర్పాటు చేసి 12 సంవత్సరాలు అయినవి. ఇప్పుడు ఎయిడ్స్ వ్యాధి గ్రాస్థులకు వ్యాధి తీవ్రతను నిర్ధారించే అత్యాధునిక, అత్యంత ఖరీదైనా %జణ%4 కోర్టు యంత్రం ప్రప్రథమంగా జిల్లావైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా" ఆర్. వెంక టరమణగారు మరియు సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా"ప్రసాదరావు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సర్వజన ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది, ఏ ఆర్ టి సెంటర్ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇదివరకు ఈ అత్యాధునిక, అత్యంత ఖారీదైనా పరీక్షలు చేయుటకు కర్నూల్ సర్వజన ఆసుపత్రికి సాంపిల్స్ పంపడం జరిగేది, ఇప్పుడు నంద్యాల జిల్లాలో ఈ సేవలు అందుబాటులోకి వచ్చినదని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డా. ఎం. శారదా బాయి తెలియజేసారు.

# పుష్ప పల్లకి వేడుకల్లో పాల్గొన్న శెట్టి విజయ్ కుమార్.



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ మే 22: అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వైశాఖమాస నృసింహ జయంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎగువ అహోబిలంలోని శ్రీ జ్వాలా నరసింహస్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లను విశేష స్వర్ణాభరణాలతో రథంపై, పుష్ప పల్లకిలో అలంకరించి మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. బుధవారం ఎగువ అహోబిలంలో స్వామివారికి చక్రస్నానం, దిగువ అహోబిలంలో శ్రీ నరసింహ స్వామి జయంతి 108 కలశ తిరుమంజనం ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బలిజ సంఘం నేత శెట్టి విజయకుమార్, సతీమణి లక్ష్మీదేవి, బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, టిడిపి ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు,అంగం శివ రాయల్(జర్నలిస్ట్) శ్రీ నరసింహ స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ, స్వామి వారి పల్లకి సేవలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహాయ, సహకారం అందిస్తానని చెప్పారు. భక్తులందరూ స్వామి వారి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మనోజ్, సంతోష్,హరి, బండి రామచంద్రుడు, జగదీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్త రాజా రామ్మోహన్ రాయ్ సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి**



ఆంధ్ర ప్రగతి డోన్ మే 22:డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో మన దేశ సంఘ సంస్కర్త రాజా రామ్మోహన్ రాయ్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ లిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీ యులను సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించ ం కుంటూ వారి అడుగుజాడల్లో నడ వాలని సామాజిక కార్యకర్త డోన్ పి.వ ంహమ్మద్ రఫి లు కోరారు. శ్రీ రాజా రామ్మోహన్ రాయ్ మే 22 - 1772 బెంగాల్ లో జన్మించారు .భారతద ేశములో సామాజిక, సంస్కరణ ఉద్యమాలను ప్రారంభించిన గొప్ప సంఘసంస్కర్త. అప్పటి ప్రముఖ సాంఘిక దురాచారమైన సతీసహగమనాన్ని రూపుమా పడానికి చాలా కృషిచేశాడు. వితంతు పునర్వివాహానికి కూడా మద్దతు పలికినాడు. స్త్రీ విద్యకై పాటుపడ్డాడు. బ్రహ్మసమాజాన్ని స్థాపించాడు. ఆంగ్లవిద్యకు అనుకూలంగా ఉండి, దేశంలో ఆంగ్ల విద్యావిధానానికి కృషిచేశాడు. అ కాలములోని బహుభార్యత్వము, మూఢన మ్మకాల పై ప్రజలను చైతన్య పరిచినాడు. సెప్టెంబర్ 27 - 1833 స్వర్గస్తులైనారు. మన దేశం కోసం ప్రాణలు అర్పించిన వీరులను ఎల్లవేళల స్మరించుకోవాలని, మన మందరం మన సంఘ సంస్కర్తల అడుగుజాడలలో నడుద్దామని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# ఫామ్-18 లో ఏజెంట్ల వివరాలు ఇవ్వండి.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 22:పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు రాజకీయ పార్టీ ప్రతినిధులతో అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడు తూ పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చేనెల 4వ తేదీ తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమైన అరగంట అనంతరం ఈవియంల కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలో 14 టేబుళ్లు ఉంటాయన్నారు. పోస్టల్ బ్యాట్ లెక్కింపులోనే భాగంగా మూడు టేబుల్ లను సర్వీస్ ఓటర్లకు ప్రత్యేకంగా కేటాయిస్తున్న కలెక్టర్ తెలిపారు.

రాజకీయ పార్టీల ఏజెంట్ల పాసుల జారీకి సంబంధించి ఈనెల 27వ తేదీలోగా కౌంటింగ్ ఏజెంట్ల వివరాలను ఫామ్-18 ఇవ్వాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు. ఒక్కొక్క పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్ వద్ద లో ఒక సహాయ రిటర్నింగ్ అధికారిని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు మొబైల్ ఫోన్లను కౌంటింగ్ కేంద్రాలలోకి అనుమతించమన్నారు. జూన్ 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురుకు మించి వ్యక్తులు ఎవరు గుమికూడి ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. బాణసంచా సామాగ్రిని విక్రయాల నిమిత్తం సంబంధిత తాసిల్దార్ నుండి ముందుగానే అనుమతులు పొంది ఉండాలని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 10వ తరగతి/ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి.

**-జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 22:10వ తరగతి/ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుండి వచ్చే నెల 3వ తేదీ వరకు, ఇంటర్మీ డియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్లకు డీటీలను కేటాయించాలని డిఆర్ఓ ను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. 10వ తరగతికి సంబంధించి 27 పరీక్షా కేంద్రాలలో 7,748 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు కలెక్టర్ వెల్లడిస్తూ.... పదవ తరగతి పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-45 గంటల వరకు జరుగుతున్నందున సంబంధిత ప్రదేశాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సంబంధి ంచి 8,813 మంది జనరల్ విద్యార్థులు, 537 మంది ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 9,350 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. రెండవ సంవత్సరం సంబం ధించి 3,933 మంది జనరల్ విద్యా ర్థులు, 465 మంది ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 4,398 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. మొదటి, రెండవ సంవత్సరం కలిపి మొత్తం 13,748 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి 05:30 గంటల వరకు రెండవ సంవత్సరం పరీక్షలను సజావుగా నిర్వహి చేందుకు బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని,

జిరాక్స్ మిషన్లను మూసి వేయిం చాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, డీఈవో సుధాకర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.వె ంకటరమణ, ఏపీఎస్ఆర్టీసీ, ఏపీఎస్పీ డీసీఎల్, కార్మిక శాఖ, జిల్లా ఎగ్జామి నేషన్కమిటీ మెంబర్ శంకర్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ త్రవ్వకాలను అరికట్టండి.

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే, 22:

నంద్యాల జిల్లా వ్యాప్తంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇసుక అక్రమ త్రవ్వకాలను అరికట్టేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్, కలెక్టర్ అధ్యక్షతన ఇసుక అక్రమ త్రవ్వకాలపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు గట్టి నిఘా ఉంచి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, త్రవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలని సబ్ డివిజనల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. దిగువ స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి అక్రమ ఇసుక రవాణా పై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తాసిల్దారులు రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులచే ముమ్మర తనిఖీలు నిర్వహించి ఇసుక అక్రమ త్రవ్వకాలను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ మేరకు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పర్మిట్ లేని ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లను సీజ్ చేసేందుకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని ఉప రవాణా అధికారిని కలెక్టర్ ఆదేశించారు. రాత్రి వేళల్లో నంద్యాల పట్టణ సమీపంలోని కుందూ నదిలో కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు అక్కడి పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కెసిసి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా గనులు మరియు భూగర్భ శాస్త్ర అధికారి రామచంద్ర, ఉప రవాణా అధికారి శివారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు రఘురాం, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల బావాపురం గ్రామంలో పోలీసు కార్డాన్ సెర్చ్ నిర్వహణ.

-06 మోటార్ సైకిళ్ళు, 40 లీటర్ల నాటుసారాయి స్వాధీనం. -బ్రాహ్మణ కోట్కూరు ఎస్సై పి.నాగార్జున

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు మే 22:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో నందికొట్కూరు రూరల్ పరిధిలోని కోళ్లబావాపురం గ్రామంలో నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ విజయభాస్కర్ ఆద్వర్యంలో సుమారు 30 స్థానిక పోలీస్ అధికారులు వారి సిబ్బందితో పోలీస్ కార్డాన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 06 మోటార్ సైకిళ్ళు 40 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నందిక ట్కూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల లో ఎటువంటి అల్లర్లు జరుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుం దని,గ్రామాల్లో అందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని జిల్లా మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని,రౌడీ షీటర్లు



నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని, నేడు వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని,ఎన్నికలలో గెలిచినవారు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు ,క్రాకర్స్ కాల్చడానికి అనుమతి లేదని, ఉండేందుకు ప్రజలకు భరోసా కల్పించేందుకు ఈ పోలీసు కార్డాన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని, ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నందికొట్కూరు పోలీస్ అధికారులు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ విజయభాస్కర్ మరియు మిడ్తూర్ ఎస్సై జగన్మోహన్ యాదవ్ , బ్రాహ్మణకోట్కూర్ ఎస్సై నాగార్జున ,ముచ్చుమర్రి ఎస్సై జయ శేఖర్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం

● ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లు కొనాల్సిందే
● ధాన్యం సేకరణకు కేంద్రం సిద్ధంగా ఉంది
● మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,మే22 రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేస్తున్నారని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి.. ఇప్పుడు ఆగస్టు 15లోగా అమలు చేస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. సన్న వడ్లకే బోనస్ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని చెప్పారు. చాలా తక్కువ మంది రైతులే సన్న రకం పండిస్తారని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. వాటిని కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయ రావు.

-నాలుగు జిల్లాల ఎస్పీలతో విడియో కాన్ఫరెన్సు నిర్వహించిన ... కర్నూలు రేంజ్ డిఐజి.

-పెట్రోల్ బంకులకు నోటీసులు జారీ చేయాలి.

-అక్రమ బాణసంచా నిల్వలు లేకుండా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి.

-అందరూ టీం వర్క్ తో బాగా పని చేయాలి.






ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 22:
బుధవారం కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ సిహెచ్. విజయ రావు ఐపియస్ కర్నూలు రేంజ్ పరిధిలోని కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద తీసుకోవలసిన పకడ్బందీ ఏర్పాట్ల పై విడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జూన్ 4 వ తేదిన జరిగే ఓట్ల లెక్కింపు పై తీసుకోవలసిన జాగ్రత్తలు, పలు సూచనలు , సలహాలు తెలియజేశారు.సమస్యాత్మక ప్రాంతాల పై నిఘా ఉంచాలి.
పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి.కమాండ్ కంట్రోల్ నుండి పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి.
కౌంటింగ్ కేంద్రాల వద్ద నిర్ధీత దూరంలో అందరూ విధంగా చూడాలి.కౌంటింగ్ కేంద్రం వద్ద కేవలం ఏజెంట్లు, అభ్యర్ధులు మాత్రమే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.పెట్రోల్ బంకులకు నోటిసులు జారీ చేసి, పెట్రోల్ ను బాటిల్స్, క్యాన్ లలలో అమ్మకుండా చర్యలు తీసుకోవాలి. అక్రమ బాణ సంచా నిల్వలు కూడా లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. దాడులు , తనీఖీలు చేపట్టాలి. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అందుబాటులో ఉండే విధంగా చూడాలి.
మే 30 వ తేది నుండే ప్రతి జిల్లాల సరిహద్దు ప్రవేశం, నిష్క్రమణ ల దగ్గర చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకోవాలి.
డిఎస్పీలు పోలీసుల అధికారులకు, ఆయా క్రిందిస్థాయి సిబ్బంది కి బందోబస్తు ప్రణాళిక పై చర్యలు తీసుకోని బ్రీఫింగ్ చేయాలి.
ప్రతి నియోజక వర్గానికి ఎస్సై అధికారిని అబ్జర్వేషన్ అధికారిని కేటాయించాలి. ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేయాలి.
ఈ విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి , అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కృష్ణ రావు ఐపియస్, వై ఎస్సార్ కడప జిల్లా అదనపు ఎస్పీ సుధాకర్ మరియు డిఎస్పీలు ఉన్నారు

# ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలతో జిల్లా ఎస్పీ కవాతు నిర్వహణ.

-స్ట్రాంగ్ రూమ్స్ పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలు.
-ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలో తప్పవు.
-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 22:
నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆళ్లగడ్డ పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో, స్థానిక పోలీస్ అధికారులతో వారి సిబ్బందితో కలిసి 4 రోడ్డు జంక్షన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో జూన్ 4వ తేదీన జరుగునున్న ఎన్నికల కౌంటింగ్ దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటు వంటి అల్లర్లు , గొడవలు జరగకుండా ఉండేందుకు మరియు ప్రజలకు భరోసా కల్పించేం దుకు ఈ పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని, జిల్లాలో అన్ని స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పెద్దలు, ప్రజలతో మమేకమై, గ్రామాల్లో అందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని, జిల్లా మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని మరియు ఈవీఎం లను ఉంచిన స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని, ఎన్నికల కౌంటింగ్ రోజున అనగా జూన్ 4వ తారీఖున కౌంటింగ్ కేంద్రాలకు ఎన్నికలలో పోటీ



చేసిన అభ్యర్ధులు మరియు వారి ఏజెంట్లు మినహా ఎవ్వరు అనవసరంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలకు రావద్దని, ఎన్నికలలో గెలిచిన అభ్యర్ధులు మరియు వారి సంబంధించిన వ్యక్తులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు చేరాదని మరియు క్రాకర్స్ కాల్చుటకు ఎలాంటి అనుమతులు లేవని,రౌడీ షీటర్లు నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని ,గ్రామాల్లో అందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని కోరారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి హెచ్చరించారు.

# సిఐటియు అభివృద్ధికి పర్సా సత్యనారాయణ చేసిన కృషి మరువలేనిది



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 22:నంద్యాల పట్టణంలోని సిఐటియు కార్యాలయం నందు సిఐటియు ఎ.పి.ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన సుదీర్ఘకాలం పనిచేసే సీఐటీయూ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడిన మహోన్నత వ్యక్తి పర్స సత్యనారాయణ అని ఆయన వర్ధన్ ఆయన 9వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి సిఐటియు సీనియర్ నాయకులు తోటమద్దులు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్ ,పట్టణ సిఐటియు ఉపాధ్యక్షులు పుల్లా నరసింహ, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్, సిఐటియు పట్టణ నాయకులు జైలాన్ , వీరితో పాటు మరి కొంతమంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ పర్స సత్యనారాయణ గారు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసే అనేక రంగాలను సంఘాలను నిర్మించి సిఐటియు అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మిక వర్గ నాయకత్వన ప్రభుత్వం ఏర్పాటై కార్మికులకు ఎలాంటి కష్టాలు లేకుండా కార్మికులందరికీ కూడు, గూడు, విద్య, వైద్యం అన్ని సమపాళ్లలో అందేలాగున చూడడం కోసం నిరంతరం కష్టపడి పని చేశారని, ప్రజల ఇబ్బందులను ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుంటే ఉద్యమాలను ఉదృతం చేసి ప్రభుత్వాల మెడలు ఉంచి కార్మికుల పక్షాన, ప్రజల పక్షాన నిలబడినారని ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన కలలుగన్న కార్మిక రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే పర్సా సత్యనారాయణ కి నిజమైన నివాళులు అర్పించినవారం అవుతామని జూన్ 4 నుండి 10వ తేదీ వరకు పర్సా సత్యనారాయణ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చేసిన సేవలను మరింత తెలుసుకొని ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడిచేలా కృషి చేయాలని అన్నారు.


# చినుకు పడితే... గ్రామాలు కంపు.. !

-పారిశుధ్యంలోపించి కంపు కొడుతున్న కాలనీలు.
-పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు
- మండల అభివృద్ధి అధికారులు.



ఆంధ్ర ప్రగతి రుద్రవరం, మే 22 : చినుకు పడితే గ్రామాలు కంపు కొడుతూ దుర్వాసన వెదజల్లుతున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామాలలోని కాలనీలలో పారిశుధ్యం లోపించి కాలనీలలో దుర్వాసన వెదజల్లుతూ ముక్కుపుటాలం అదిరేలా కంపు కొడుతున్నాయి. దీంతో రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. రుద్రవరం మండలంలో గత ఐదు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి దీంతో చినుకు పడితే చిత్తడే అన్న చందంగా పారిశుద్ధ్యం లోపిస్తుంది. గ్రామాలలోని కాలనీలలో వర్షపు నీరు నిలిచిపోయి మురికి కూపాలుగా తయారై దుర్వాసన వెదజల్లుతున్నాయి. ప్రధాన రహదారుల్లో నిలువచేరిన నీరు మురికిగా తయారై ముక్కుపుటాలం అదిరేలా దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు బాటసారిలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలలో మురికికుంటలతో పాటు చెత్తాచెదారం నిల్వ ఉంచడంతో ముక్కుపుటాలం అదిరేలా దుర్వాసన వెదజల్లుతుండడంతో ఈ దుర్వాసనతో రోగాల బారిన పడే ప్రమాదం నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. వర్షాలు కురిస్తే పారిశుద్ధ్యం లోపిస్తుందని దీంతో ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటారని పంచాయతీ కార్యదర్శులకు మండల అభివృద్ధి అధికారులకు తెలిసిన పట్టించుకోవడంలేదని ప్రజల ఆరోపిస్తున్నారు పారిశుధ్యం పై దృష్టి సారించడం లేదని ప్రజల ఆరోగ్యం పై వారికి బాధ్యత లేదా అని ఆయా గ్రామాలలో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్యం పనులు చేపట్టి కాలనీలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 22:నెట్ వర్క్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు సంబంధిత యాజమా న్యాలను సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో నెట్ వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ప్రాణాపాయ, అత్యవసర కేసులకు ఆరోగ్యశ్రీ కింద వైద్య చికిత్సలు అందించాలని నెట్ వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాలను కోరారు. పెండింగ్లో వున్న బిల్లుల బకాయిలన్నింటిని ప్రభుత్వం త్వరలో చెల్లిస్తుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే 2300 కోట్లు రూపాయలు నిధులు మంజూరయ్యాయని... మిగిలిన బకాయిలను కూడా విడతల వారీగా ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. అత్యవసర కేసులకు సంబంధించిన చికిత్సలకు ఆటంకం కలగకుండా నెట్ వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాలు మానవతా దృక్పథంతో వ్యవరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రూపేంద్రనాధరెడ్డి, డియంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫరూళ్ళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ వరప్రసాద్, నెట్ వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాలు పాల్గొన్నారు.